# 15

# పరిశుద్ధాత్మ యేసును ఎలా మహిమపరచుతాడు

## (యోహాను 16)

*"ఆయన నావాటిలోనివి తీసుకొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమపరచును. తండ్రికి కలిగియున్నవన్నియు నావి, అందుచేత ఆయన నావాటిలోనివి తీసికొని మీకు తెలియజేయునని నేను చెప్పితిని" (14, 15 వచనాలు).*

మేడగదిలో తన అపొస్తలులతో చేసిన సంభాషణలలో, తాను వెళ్ళిపోయిన తరువాత ఆయన పరిశుద్ధాత్మను పంపుతానని వాగ్దానము చేశాడు. పరిశుద్ధాత్మ వారితో ఉండుట మూడు సర్వోత్కృష్టమైన ముఖ్యమైన విధులను నెరవేర్చవలసియుండెనని యోహాను 16వ అధ్యాయం సూచిస్తుంది. మొదటిది, పరిశుద్ధాత్మ యేసు పరిచర్యను మరియు జీవితమును గూర్చి లోకమును ఒప్పుకొన చేస్తాడు (8-11 వచనాలు). రెండవది, అపొస్తలుల ద్వారా ప్రపంచ వ్యాప్తముగా సువార్తకు కావలసిన నడిపింపును అందిస్తాడు (13 వచనం). మూడవది, ఆయన యేసును మహిమపరుస్తాడు (14, 15 వచనాలు).

"మహిమపరచు" అను పదము యేసు యొక్క సహజమైన మంచితనమును, దేవత్వమును, మరియు రక్షించు స్వభావమును తెలియజేస్తుంది. పరిశుద్ధాత్మ యిచ్చిన బయల్పాటు పరోక్షముగా క్రీస్తును ఆరాధించుట, స్తుతించుట మరియు మహిమ పరచుటను కలుగజేస్తుంది. తనను తాను మహిమపరచుకొనుటకు పరిశుద్ధాత్మ పంపబడలేదు, కాని అపొస్తలులను మరియు లోకమును క్రీస్తువైపుకు నడిపిస్తాడు మరియు ఆయన లోకమునకు తెచ్చు రక్షణను చూపుతాడు.

ఈ చర్చాభాగములో (14, 15 వచనాలు) పరిశుద్ధాత్మ యేసును ఎలా మహిమపరచుతాడో అపొస్తలులకు ఆయన బహిరంగం చేశాడు.

### ఆయన నొక్కి చెప్పినది

*పరిశుద్ధాత్మ ఆయన ప్రకటించినదానిని గట్టిగా నొక్కి చెప్పుట ద్వారా యేసును ఘనపరుస్తాడని చెప్పుట ప్రారంభించాడు.* యేసు యిలా చెప్పాడు, "ఆయన నా వాటిలోనివి తీసుకొనును ..." క్రీస్తు చేసినదానిమీద కట్టుచున్నాడు – ఆయన బోధ, పరిచర్య, మరణము మరియు పునరుత్థానము – క్రీస్తు ద్వారా అందుబాటులోనికి తేబడిన గొప్ప రక్షణను పరిశుద్ధాత్మ సమస్త భావమును వివరించుట ద్వారా, పదిలపరచుట ద్వారా మరియు అన్వయింపజేయుట ద్వారా తెలియజేస్తాడు.

క్రీస్తు అనుచరులు తరువాత "క్రైస్తవులు" అనబడతారు (అపొస్తలుల కార్యములు 11:26 చూడుము). ఆయన శాశ్వతమైన ఉద్దేశముకొరకు లోకమును నడిపించుటకు దేవుడు

క్రీస్తును పంపియున్నాడు. అందువలన యేసు వచ్చి తండ్రికి మరణమగునంతగా విధేయుడై ఉండెను, ఆయన ఉన్నతముగా హెచ్చించబడి మరియు క్రైస్తవ యుగమునకు ప్రభువుగా చేయబడెను. పౌలు యిలా వ్రాశాడు,

> అందుచేతను పరలోకమందున్న వారిలో గాని, భూమిమీద ఉన్నవారిలోగాని, భూమిక్రింద ఉన్నవారిలోగాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతినామమునకు పైనామమమును ఆయనకు అనుగ్రహించెను (ఫిలిప్పీయులకు 2:9–11).

పరిశుద్ధాత్మ, ప్రేరేపణద్వారా, యేసు నెరవేర్చిన శాశ్వత భావమును తెలియజేయును. శాశ్వతమైన యేసు పనిని నొక్కిచెప్పడం పరిశుద్ధాత్మ చేస్తాడు.

## ఆయన వివరణ

*దానితోపాటు, యేసు యిలా చెప్పాడు, ఆయన చేసిన వాటి వివరణలు అందించుచు పరిశుద్ధాత్మ ఆయనను మహిమపరచును.* "ఆయన నావాటిలోనివి తీసికొని *మీకు తెలియజేయును"* (16:14; నొక్కి చెప్పింది నాది) అనేవి యేసు మాటలై ఉండెను. యేసు వెడలిపోవునప్పుడు, ఆయన కార్యము మరియు రాజ్యపు వివరణలు వారికి ఇంకను అనిశ్చయముగా ఉండెను. వారికి, వాటిని గూర్చి తెలుసును మరియు యేసు వాటిని గూర్చి మాట్లాడుచున్నాడని వినియుండిరి, కాని పరిశుద్ధాత్మ వారిని నింపి వారిని నిర్మలము చేస్తాడనే ఆయన ప్రణాళిక వారికి అర్థముగాక తెల్లబోయిన ముఖములతో నుండిరి. బహుశ వారు ఆయన ఆరోహణమును చూచుటకు వెళ్ళుతున్నప్పుడు కూడ, ఇంకనూ వారు రాజ్యపు స్వభావమును గూర్చి అడుగుచుండిరి (అపొస్తలుల కార్యములు 1:7, 8). వారికి బయలుపరచుటవలన మరియు యేసు వారికి ఏమి చెప్పాడో వాటిని వారి మనస్సులకు తెచ్చుటవలన, పరిశుద్ధాత్మ వారికి లోతైన సంగతులను *తెలియజేయును.* "తెలియజేయుట" అను పదము గ్రీకు పదమైన *anangello* నుండి పుట్టినది, అనగా వివరములను సూక్ష్మముగా అర్థము చేసుకొని ప్రకటించుట.

పరిశుద్ధాత్మ వారికి ఆదరణకర్తయైయుండి (14:26). వారు ఇంతకు మునుపు వినని సర్వ సత్యమును వారి మనస్సులకు తెచ్చుచు నడిపించవలసినవాడైయుండెను. అపొస్తలుల జీవితాలలో ఉండునట్లు మరియు దేవుని ప్రణాళికలో ఉన్నట్లు పరిశుద్ధాత్మ క్రీస్తు పరిచర్యకు ముఖ్య స్థానం యిస్తాడు.

## ఆయన ఔన్నత్యము

*పరిశుద్ధాత్మ యేసును హెచ్చించుటద్వారా ఆయనను మహిమపరచుతాడు.* యేసు అపొస్తలులకు యిలా తెలియజేశాడు, "తండ్రికి కలిగినవన్నియు నావి, అందుచేత (పరిశుద్ధాత్మ) ఆయన నావాటిలోనివి తీసికొని నన్ను మహిమపరచును" (16:15). సారాంశంలో దేవుని సంకల్పమునకు కేంద్రమై, తండ్రి చిత్తమును సంపూర్ణంగా అమలుపరచుటకు యేసు పంపబడెను. "దేవుని సంపూర్ణత" ఆయనయందు నివసించుచున్నది (ఎఫెసీయులకు

3:19). ఆయనయందు జనులు "సంపూర్ణులుగా" చేయబడగలరు; ఆయన సమస్త ప్రధానులమీద అధికారులమీద శిరస్సైయున్నాడు (కొలొస్సయులకు 2:10). యేసు దేవత్వముయొక్క పరిపూర్ణతగా మరియు ప్రాతినిధ్యముగా యేసు భూలోకమును దర్శించాడు: ఏలయనగా, "దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది" (కొలొస్సయులకు 2:9).

యేసు తన తండ్రివలన వినినవాటినే బోధించాడు మరియు చేశాడు. యేసును ఎవరు సన్నిహితముగా పరిశీలించియుండిరో మరియు అవగాహనతోనుండిరో వారు తండ్రిని చూచియుండిరి (యోహాను 14:9), మరియు యేసు తన పరిచర్యలో చేసినదానిని గ్రహించిన వారు యేసును పంపించిన తండ్రి యొక్క దైవికమైన కారణమును గ్రహించగలిగిరి. మానవ దేహమును ధరించుట ద్వార మానవ స్థానములో రావడానికి మరియు తన తండ్రి చిత్తమును చేయుటకు యేసును బలపరచింది (హెబ్రీయులకు 10:7).

**ముగింపు**

యేసు ఏమి సంపూర్తిచేశాడో దానిని నొక్కివక్కాణించుటవలన మరియు యేసు భూమిమీద ఉన్నప్పుడు ఆయన ఏమి చెప్పాడో మరియు ఏమి చేశాడో వాటిని వివరించుట ద్వార పరిశుద్ధాత్మ ఆయనను మహిమపరచుతాడు. ఉద్దేశములలో మరియు ప్రణాళికలలో తండ్రికి మరియు కుమారునికి మధ్య ఏకత్వమును వివరించుట ద్వారా పరిశుద్ధాత్మ క్రీస్తును హెచ్చించాడు.

---

*"అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ **ఆత్మ** వారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి.*

*ఆ కాలమున ఆకాశము క్రిందనుండు ప్రతి జనములలో నుండి వచ్చిన భక్తిగల యూదులు యెరూషలేములో కాపురముండిరి. ఈ శబ్దము కలుగగా జనులు గుంపులుగా కూడివచ్చి, ప్రతి మనుష్యుడు తన తన స్వభాషతో వారు మాటలాడుట విని కలవరపడిరి" (అపొస్తలుల కార్యములు 2:4-6).*

*"మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను" (అపొస్తలుల కార్యములు 2:36).*